www.nagaranijam.com
PRGI/RNI NO: APTEL/2013/54450

# నగరనిజం

అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక
www.nagaranijam.com

సంపుటి : 13 | సంచిక : 239 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 18 మంగళవారం, నవంబర్ 2025 | పేజీలు : 4+ | ₹3

Volume : 13 | Issue : 239 | Rangareddy | Editor : Yela.Purushotham | 18 Tuesday ,November 2025 | Pages : 4 + | Price : 3/-

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

NN NEWS నగరనిజం



## జిల్లాలో ప్రతి సోమవారం డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం

- ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించే లక్ష్యంతో.....
- డయల్ యువర్ ఎస్పీ ఫోన్ నెంబర్ 08416 255601
- మొదటి రోజే డయల్ యువర్ ఎస్పికి 26 ఫోన్ కాల్స్
- జిల్లా ఎస్పీకె. నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17 నగర నిజం:**వికారాబాద్ జిల్లా ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించే లక్ష్యంతో, జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి సోమవారం నాడు డయల్ యువర్ ఎస్పీ' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభించిన మొదటి రోజే ఈ కార్యక్రమానికి అద్భుతమైన స్పందన లభించింది. వివిధ పోలీస్ స్టేషన్ల పరిధి నుండి మొత్తం 26 కాల్స్ వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల్లో మహిళల భద్రతకు సంబంధించిన సమస్యలు, మాడిఫైడ్ సైలెన్సర్లతో కూడిన వాహనాల ద్వారా ఇబ్బందులు,అక్రమ ఇసుక రవాణా, అక్రమ ఎర్రమట్టి రవాణాకు సంబంధించిన ఫిర్యాదులు. భార్యాభర్తల మధ్య గొడవలు, వ్యక్తిగత సమస్యలు, పొలాలలోకి అక్రమంగా ప్రవేశించడం, మండల కేంద్రాలలో ట్రాఫిక్ సమస్యలు మొదలగు అంశాలపై ఫిర్యాదులు నమోదయ్యాయి."ప్రజలు తమ ఫిర్యాదులను నమోదు చేయడానికి సుదూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా, ఫోన్ ద్వారానే అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది," అని తెలిపారు.ప్రతి సోమవారం, ఉదయం 11:00 గంటల నుండి 12:00 గంటల వరకు జిల్లా ఎస్పీ స్వయంగా ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటారు. జిల్లా ఎస్పీని సంప్రదించడానికి 08416 255601 నెంబర్ కు సంప్రదించాలని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఇట్టి విషయాలపైనా తక్షణమే చర్యలు తీసుకొని, ప్రజలకు మెరుగైన సేవలందించడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని ఎస్పీ హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్ , ఇతర అధికారులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 9 త ర్వాతే స్థానిక ఎన్నికలు

- రేవంత్ కేబినెట్ కీలక నిర్ణయం,

**హైదరాబాద్ఎ,నగరనిజం:** తెలంగా ణలో ఆ పార్టీ ఈ పార్టీ తేడా లేకుం డా సర్వత్రా ఆసక్తికరంగా మారిన స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశం లేనట్లే కనబడు తోంది. గడిచిన రెండు మూడు నెల లుగా రేపు మాపు అంటూ ఉ త్కం ఠ భరిత వాతావరణాన్ని నెలకొ ల్పుతోన్న స్థానిక సంస్థల ఎన్నికలు మరింత ఆలస్యం కావడం తేలిపోవ డంతో ఆశావాహులు ఉసూరు మం టున్నారు.ఎన్నికలకు సంబంధించి ఒక అడుగు ముందుకు పడితే నా లుగు

మిగతాది 2లో

# సామాజికవేత్త కందకట్ల సిద్దురెడ్డికి హై రేంజ్ ఇన్స్పైరింగ్ ఇండియన్ అవార్డు






- టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా పురస్కారం అందజేసిన హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంస్థ
- సామాజికవేత్త కందకట్ల కు దక్కిన ప్రతిష్టాత్మక పురస్కారం
- సిద్దు రెడ్డి సామాజిక సేవలను గుర్తించి ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందజేసిన హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంస్థ
- సిద్దు రెడ్డి సేవలను ప్రశంసించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపిన కందకట్ల

**రాజేంద్రనగర్,నవంబర్ 17 (నగరనిజం ప్రతినిధి):** సామాజిక సేవే లక్ష్యంగా పెట్టుకొని సర్కారు బడులను తీర్చిదిద్దుతూ నిరుపేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్దురెడ్డికి ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది.సిద్దు రెడ్డి సేవలను గుర్తించిన హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంస్థ..... "హై రేంజ్ ఇన్స్పైరింగ్ ఇండియన్" అవార్డు తో ఆయనను ఘనంగా సత్కరించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా సిద్దు రెడ్డికి ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందజేసింది ఆ సంస్థ. మరోవైపు సామాజిక సేవతో ప్రభుత్వ బడుల్లో చదివే నిరుపేద విద్యార్థులకు ఆపన్న హస్తం అందిస్తున్న కందకట్ల సిద్దు రెడ్డి సేవలను ఎంతగానో ప్రశంసించారు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ కు చెందిన ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డిది నిరుపేద కుటుంబం. తల్లి కందకట్ల బుచ్చమ్మ రెక్కల కష్టంతో సర్కారు బడిలో చదివి వ్యాపారవేత్తగా రాణించిన ఆయన గొప్ప సామాజిక వేత్తగా ఎదిగారు. సర్కారు బడిలో చదివి పైకి వచ్చిన సిద్దు రెడ్డి.... సర్కారు బడిలో విద్యార్థులకు ఏ కష్టం వచ్చినా సరే నేనున్నా అంటూ వారిలో భరోసా కల్పిస్తున్నారు. సర్కారు బడిలో చదివే విద్యార్థులకు తన వంతు సాయం అందిస్తూ సర్కారు బడులను సింగారిస్తున్నారు. సర్కారు బడులను తీర్చిదిద్దడమే కాకుండా అందులో చదివే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఫలితం కందకట్ల సిద్దు రెడ్డి..... ద్వారా దాదాపు 2000 మందికి పైగా విద్యార్థులు లబ్ధి పొందారు. ఈ నేపథ్యంలో యువతతో పాటు తోటి వారికి ఆదర్శంగా నిలుస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి సేవలను గుర్తించింది హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంస్థ. ఈ మేరకు సిద్దు రెడ్డి సామాజిక సేవలను గుర్తించిన ఆ సంస్థ.... ఆయనకు ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందజేసింది. ఈ మేరకు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా "హై రేంజ్ ఇన్స్పైరింగ్ ఇండియన్" అనే అవార్డుతో సిద్దు రెడ్డిని ఘనంగా సత్కరించింది హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంస్థ. ఈ సందర్భంగా మాట్లాడిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్.... కందకట్ల సిద్దు రెడ్డి సామాజిక సేవలను ఎంతగానో ప్రశంసించారు. తోటి యువతకు ఆదర్శంగా నిలుస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న సిద్దు రెడ్డి అందరికీ ఆదర్శప్రాయుడని ఆయన కొనియాడారు. మరోవైపు తాను సామాజిక సేవలను గుర్తించి ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందజేసిన హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంస్థ ప్రతినిధులకు సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.






## సౌదీ అరేబియాలో బస్సు ప్రమాదం పట్ల బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ దిగ్భ్రాంతి



**హైదరాబాద్ నవంబర్ 17 (నగరనిజం న్యూస్ ):** సౌదీ అరేబియాలో చోటుచేసుకున్న ఘోర బస్సు ప్రమాదంలో ప్రయాణికులు, తెలంగాణ వాసులు దుర్మరణం చెందడం అత్యంత హృదయ విదారకమైన ఘటన. ఈ ఘటనపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు . ఈ ఘటన రాష్ట్రాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలు ధైర్యంగా ఉండాలి. వారి కుటుంబాల పట్ల బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ సంతాపం వ్యక్తం చేస్తోంది. ఉమ్రా యాత్రకు వెళ్లిన తెలంగాణ రాష్ట్ర పౌరులు ఇలాంటి దారుణ ప్రమాదానికి గురవడం కుటుంబాలను శోకసంద్రంలో ముంచెత్తింది. మృతిచెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాద సమయంలో భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను. ఈ ప్రమాదం అనంతరం కేంద్ర విదేశాంగ శాఖ అత్యంత వేగంగా చర్యలు ప్రారంభించింది. మృతదేహాల గుర్తింపు, సహాయక చర్యలు, అలాగే సౌదీ అధికారులతో అవసరమైన సమన్వయం కోసం భారత ఎంబసీ ఇప్పటికే కార్యాచరణ చేపట్టింది. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా కేంద్రంతో సమన్వయం పెంచి, మృతదేహాల తరలింపు సహా అవసరమైన అన్ని సహాయక చర్యలను వేగవంతం చేయాలని కోరారు.



## అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం





**వలిగొండ, నవంబర్ 18( నగర నిజం)** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సుంకిశాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి 28వ బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమ వారం మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.డాక్టర్ పైళ్ళ మల్లారెడ్డి –సాధన USA వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, యాదగిరిగుట్ట ప్రధాన అర్చకులు కారంపొడి నరసింహ చార్యులు అర్చక బృందంతో కలిసి వేదఘోషాలు, మంత్రోచ్చరణల మధ్య కళ్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వర్తించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించి ఆశీర్వాదాలు పొందారు.అన్నప్రసాద వితరణను పైళ్ళ మల్లారెడ్డి కుటుంబ సభ్యులు ౦ పైళ్ళ సంజీవరెడ్డి, మనోరమ్మ తదితరులు సేవార్ధంగా నిర్వహించారు.కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర స్వామి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, అర్చకులు, గ్రామ ప్రజలు, మహిళలు, మండలంలోని భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేశారు.

## సాయంత్రం ఐదు గంటలు దాటగానే తెలంగాణలో చలి విరుచుకుపాటు- దగ్గు, జలుబుతో ఆసుపత్రులకు క్యూ కడుతున్న ప్రజలు



**వలిగొండ నవంబర్17( నగరనిజం )** తెలంగాణలో శీతల గాలులు ఉధృతంగా వీయడంతో రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత పెరిగింది. ప్రత్యేకించి సాయంత్రం ఐదు గంటలు దాటగానే ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోవడంతో ప్రజలు చలికి వణుకుతున్నారు. వాతావరణ మార్పులు, పెరిగిన కాలుష్యం, గాల్లో బ్యాక్టీరియా స్థాయిలు పెరగడం కలిసి ఆరోగ్య సమస్యలు మరింత ఉధృతమయ్యాయి. ఇంటింటా దగ్గు, జలుబు, జ్వరాలతో బాధపడుతున్న వారి సంఖ్య భారీగా పెరిగింది. ముఖ్యంగా 15 నుండి 20 రోజులు దాటినా తగ్గని దగ్గుతో జనాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపిల్లలు, పెద్దవాళ్లు ఎవ్వరూ తప్పకుండా ఈ చలి ప్రభావానికి గురవుతున్నారు.

## డిసెంబర్ 9 త ర్వాతే స్థానిక ఎన్నికలు

**మొదటి పేజీ తరువాయి**

అడుగులు వెనకకు పడడం ఇటీవల కాలంలో సర్వసాధారణ మైంది.ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిం చ తలపెట్టిన ప్రజాపాలన వారోత్స వాలు పూర్తయిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ మంత్రివర్గ సమావేశం తీర్మానించడంతో మళ్లీ ఆ గమ్య గోచర పరిస్థితి నెలకొంది. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సా హం చూపుతోన్న ఆశావాహుల్లో నిరుత్సాహం నిలువెల్లా నిండిదంటే అతిశయోక్తి కాదు. తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజాపాల న వారోత్సవాలు నిర్వహించాలని సోమవారం జరిగిన మంత్రివర్గ స మావేశంలో నిర్ణయించారు.

# డాక్టర్ ప్రేమ్ రాజ్ కోసం చిటికెల వెంకటయ్య మోకాలి మొక్కులు





- **రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బీజేపీ నేత డాక్టర్ ప్రేమ్ రాజ్ త్వరగా కోలుకోవాలని రాములోరికి 101 టెంకాయలు కొట్టిన బీజేపీ నేతలు**
- **పెద్దతూప్ర లోని రామాలయంలో మాజీ సర్పంచ్ చిటికెల వెంకటయ్య ఆధ్వర్యంలో బీజేపీ నేతల ప్రత్యేక పూజలు**

**రాజేంద్రనగర్,నవంబర్ 17 (నగరనిజం ప్రతినిధి):**రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ప్రేమ్ రాజ్ త్వరగా కోలు కోవాలని ఆ పార్టీ శంషాబాద్ మండల మాజీ అధ్యక్షుడు, పెద్దతూప్ర మాజీ సర్పంచ్ చిటికెల వెంకట య్య మోకాలి మొక్కులు మొక్కారు. ఈ మేరకు చిటికెల వెంకటయ్య ఆధ్వర్యంలో పెద్దతూప్ర గ్రామానికి చెందిన ఆ పార్టీ నేతలు మోకాలి పై దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రేమ్ రాజ్ త్వరగా కోలుకొని ప్రజల్లోకి రావాలని కోరుతూ సోమవారం నాడు పెద్దతూప్ర లోని శ్రీరాముడి ఆలయంలో రాములోరికి 101 కొబ్బరికాయ లు కొట్టారు.రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ కు చెందిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజ్ దంపతులు నాలుగు రోజుల క్రితం కారులో రంగారెడ్డి జిల్లాలోని మాడుగుల గ్రామానికి వెళుతూ రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో డాక్టర్ ప్రేమ్ రాజ్ దంపతులు తీవ్రంగా గాయపడగా కారు పూర్తిగా నుజ్జు,నుజ్జు అయింది. ప్రస్తుతం డాక్టర్ ప్రేమ్ రాజ్ దంపతులు ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డాక్టర్ ప్రేమ్ రాజ్ దంపతులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ సోమ వారం నాడు శంషాబాద్ మండల్ బీజేపీ మాజీ అధ్యక్షుడు, పెద్దతూప్ర మాజీ సర్పంచ్ చిటికెల వెంకటయ్య ఆధ్వర్యం లో గ్రామంలోని శ్రీ సీతారాముల ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డాక్టర్ ప్రేమ్ రాజ్ త్వరగా కోలుకోవాలని మోకాలి పై కూర్చొని స్వామివారిని వేడుకున్నారు. ఈ మేరకు చిటికెల వెంకటయ్య ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ఆ పార్టీ సీనియర్ నేతలు కే.లక్ష్మణ్ నాయక్, డి.రాజు,కే.రాజకుమార్ గౌడ్, కే.వెంకటేష్,సీహెచ్ యాదయ్య,డి.కృష్ణయ్య గౌడ్, కే.ప్రవీ ణ్,కే.శ్రావణ్ కుమార్,కే.హీర్యా నాయక్, సీహెచ్.శ్రీకాంత్, సీహెచ్ ప్రవీణ్, సీహెచ్ రఘు, సీహెచ్ యాదగిరి, బి.ప్రవీణ్ కుమార్,ఎం.చంద్రశేఖర్ జి.శంకరయ్య, ఎన్.యాదయ్య,కే.రవీందర్ గౌడ్,టీ.శౌరెడ్డి తదితల పార్టీ నేతలు కార్యకర్తలు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. డాక్టర్ ప్రేమ్ రాజ్ త్వరగా కోలుకొని పార్టీ కార్యకర్తల మధ్యలోకి రావాలని కోరుకుంటూ మోకాలి పై కూర్చొని స్వామివారిని వేడుకున్నారు. అనంతరం ఆలయ ధ్వజస్తంభం వద్ద స్వామివారికి 101 కొబ్బరికాయలు కొట్టారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ డాక్టర్ ప్రేమ్ రాజ్ దంపతులు శ్రీరాముడి దయతో త్వరగా కోలుకోవాలని చిటికెల వెంకటయ్య స్వామి వారిని వేడుకున్నారు.



## తల్లి ఆరోగ్యం కోసం 42 రోజుల దీక్ష చేసిన తీగల శివ ముదిరాజ్

- **కాళ్లకు చెప్పులు వేసుకోకుండా వెండికొండ సిద్దేశ్వరుడి దీక్ష చేపట్టిన సామాజిక వేత్త**
- **తల్లి ఆరోగ్యం నయం కావడంతో వెండికొండ సిద్దేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన శివ ముదిరాజ్**





**రాజేంద్రనగర్,నవంబర్ 17 (నగరనిజం ప్రజలు):** నవ మాసాలు మోసి కని పెంచిన కన్న తల్లి తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో వెండికొండ సిద్దేశ్వరుడి దీక్ష చేపట్టారు సామాజికవేత్త తీగల శివ ముదిరాజ్. ఈ మేరకు 42 రోజులపాటు కాళ్లకు చెప్పులు వేసుకోకుండా దీక్ష చేపట్టిన ఆయన.... తల్లి ఆరోగ్యం కుదుట పడడంతో చారిత్రక వెండికొండ సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించి మొక్కు చెల్లించుకున్నారు.వివరాల్లోకి వెళితే..... రంగారెడ్డి జిల్లా శంషాబాద్ రాయల్ విల్లా కాలనీకి చెందిన తీగల శివ ముదిరాజ్ సామాజికవేత్తగా కొనసాగుతున్నారు. అయితే ఇటీవల ఆయన తల్లి తీవ్ర అనారోగ్యంతో మంచం పట్టారు. దీంతో ఆయన తల్లిని వివిధ ఆస్పత్రుల్లో చూపించి వైద్య పరీక్షలు చేయించారు. మరోవైపు తల్లి ఆరోగ్యం కుదుటపడాలని శంషాబాద్ లోని చారిత్రక వెండికొండ సిద్దేశ్వర స్వామిని వేడుకుంటూ దీక్ష చేపట్టారు తీగల శివ ముదిరాజ్. ఈ మేరకు కాళ్లకు చెప్పులు వేసుకోకుండా 42 రోజులపాటు దీక్ష చేపట్టిన ఆయన.....42 రోజులపాటు కాళ్లకు చెప్పులు వేసుకోకుండా తిరిగారు. అయితే వెండి కొండ సిద్దేశ్వర స్వామి కరుణించడంతో శివ ముదిరాజ్ తల్లి ఆరోగ్యం కుదుటపడింది. దీంతో ఆయన చారిత్రక వెండికొండ సిద్దేశ్వర స్వామి ఆలయం లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం నిర్వహించారు.కోరిన కోరికను తీర్చినందుకు ఆయన సిద్దేశ్వర స్వామికి మొక్కు చెల్లించుకున్నారు. సిద్ధేశ్వర స్వామి ఆశీస్సులతో తల్లి ఆరోగ్యం కుదుటపడడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా తీగల శివ ముదిరాజ్ ప్రకటించారు.

# కొత్వాల్ గూడ ఆనంద కన్వెన్షన్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

- **మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన ఆర్జీఐఏ పోలీసులు**
- **అనారోగ్యం సమస్యతో మృతి చెంది ఉంటాడని భావిస్తున్న పోలీసులు**






**రాజేంద్రనగర్,నవంబర్ 17 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని కొత్వాల్ గూడ వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం. మృతుడు అనారోగ్య సమస్యలతో మృతి చెంది ఉంటాడని భావిస్తున్నట్లు పోలీ సులు ప్రకటించారు. ఈ ఘటన శంషాబాద్ మున్సిపాలిటీ కొత్వాల్ గూడ పరిధిలోని ఆనంద కన్వెన్షన్ వద్ద సోమవారం నాడు చోటు చేసుకుంది. శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ ఇన్స్పెక్టర్ బాలరాజు కథలం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి లోని కొత్వాల్ గూడ ఆనంద కన్వెన్షన్ - ఏకో పార్క్ సమీపంలో గుర్తు తెలియదు ఓ వ్యక్తి మృతదేహం (35) పడి ఉన్నట్లు స్థాని కులు పోలీసులకు సమాచారం అందిం చారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలాన్ని సందర్శించిన పోలీసు లు.... మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ కి తరలించారు. మృతుడి ఒంటిపై పర్పుల్ కలర్ నిక్కర్ లైట్ గ్రీన్ వైట్ కలర్ చెక్స్ షర్ట్ ధరించి ఉన్నట్లు సీఐ బాలరాజు తెలిపారు. అయితే ఏదైనా అనారోగ్య సమస్యతో అతను మృతి చెంది ఉంటాడని భావిస్తున్నట్లు సీఐ బాలరాజు అభిప్రాయపడ్డారు. మృతుడికి సంబంధించి ఎవరైనా బంధువులు ఉంటే శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాలరాజు ప్రకటించారు.

# రైతు అన్నదానం మూడో విడత





**నగర నిజం, జవహర్ నగర్, నవంబర్ 17:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిర్వహించే రైతు అన్నదానం కార్యక్రమం మూడో విడతగా సోమవారం జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు ఈ సేవను వినియోగించుకొని హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు పరిరక్షణ సమితి అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని మాట్లాడుతూ, ప్రతి సోమవారం ప్రజావాణికి వందల సంఖ్యలో సందర్శకులు వస్తుంటారని, అందులో కొంతమందికైనా తమ సమితి తరఫున అన్నదానం అందించడం ఆనందాన్నిస్తోందన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ప్రభుత్వం ఐదు రూపాయలకే భోజనం అందించే కార్యక్రమం ప్రారంభిస్తే మరింతమందికి ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ విషయంపై త్వరలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తామని పేర్కొన్నారు. సంస్థ ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల సత్యనారాయణ మాట్లాడుతూ, గత మూడు వారాలుగా తమ శక్తి మేరకు సుమారు వందమంది వరకు అన్నదానం అందిస్తున్నామని తెలిపారు. దాతలు ముందుకు వస్తే మరింతమందికి సేవలు అందించే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దాతలు సహకారం ఫోన్ పే, గూగుల్ పే ద్వారా అందించవచ్చుని, తమ నెంబర్ 90320 88236 అని తెలిపారు. మూడో విడత అన్నదాన కార్యక్రమానికి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఫారుక్, సామాజిక కార్యకర్త రచన రెడ్డి సహకరించగా, వారికి సంస్థ తరఫున ధన్యవాదాలు తెలిపారు. తదనంతరం సంస్థ సభ్యులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సోమవారం రైతు అన్నదానం కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, తమ నుండి అన్నదానం స్వీకరించిన వారిచే వ్యక్తమవుతున్న ఆనందం తమకు మరింత ఉత్సాహాన్నిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అంబాల మల్లేష్, ఎండి రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవయే మాధవసేవ





- గొట్టిముక్కుల గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం
- ప్రగ్యా సేతు ఆర్గనైజేషన్ వారి సౌజన్యంతో.....
- నిర్వాహకులు సామల పవన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17 నగర నిజం :** ప్రగ్యా సేతు ఆర్గనైజేషన్ వారి సౌజన్యంతోవికారాబాద్ మండలం గొట్టి ముక్కుల గ్రామంలో ఉచిత మెగా వైద్య పరీక్షా శిబిరం నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు సామల పవన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.శిబిర ప్రారంభ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ప్రధాన అతిథ్యులైన శ్యామ్లా నారాయణ సహచరిని శ్యామ్లా సువర్ణ,శ్రీ అగ్రసేన్ మహరాజ్ చిత్ర పటాలకు పూల మాలలు సమర్పించి దీప ప్రజ్వలన చేశారు. సౌజన్య కర్త మాజీ ఎంపీపీ సామల నారాయణ, శ్రేయ్ అగర్వాల్, లంగర్ హౌస్ రెనోవా హాస్పిటల్, ఆబిడ్స్ అండ్ బంజారాహిల్స్ స్వరూప్ ఐ కేర్ సెంటర్, అబిడ్స్ అండ్ బేగంపేట శ్రీ ప్రియాంక డెంటల్ క్లినిక్, లకిడికపూల్ వాసవి ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్, బేగంపేట, సుల్తాన్ బజార్ గోయల్ ఫార్మా ల వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య పరీక్షా శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. వీరందరితో పాటు విశేష సహకారం అందించిన కోటి లోని భారత్ వికాస్ పరిషత్ వారికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పరీక్షా శిబిరం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు కొనసాగిందన్నారు. ఇందులో భాగంగా కంటి పరీక్షలు, జనరల్ ఫిజీషియన్, కార్డియాలజీ, ఆర్థోపెడిక్, గైనకాలజిస్ట్, పీడియాట్రిక్, అంకాలజిస్ట్, డెంటల్, ఫిజియోథెరపీ వంటి వైద్య సేవల తో పాటు ఉచిత పరీక్షలు నిర్వహించి రోగులకు మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలు పాల్గొని వైద్య సేవలను వినియోగించు కోవడం జరిగిందని తెలిపారు.అగర్వాల్ మానవ సేవ మంచ్ శ్యామ్ సుందర్ అగర్వాల్,వినోద్ అగర్వాల్,విష్ణు గుప్తా,జయప్రకాష్ అగర్వాల్,అజయ్ గుప్తా, డాక్టర్ రవి, గోయల్ ఫార్మా శ్రేయ్ అగర్వాల్,శిల్పా అగర్వాల్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రగ్యా సేతు ఆర్గనైజేషన్ వారు రాహుల్,నరేష్,రోహిత్, వాలంటీర్లు,తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

# పెంజర్ల గ్రామంలో కార్తిక వన భోజనం పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి





**షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 17 నగర నిజం** కొత్తూర్ అనంత పద్మనాభ స్వామి దేవాల యం ఆవరణలో నియోజకవర్గ రెడ్డి సేవ సమితి, మహిళ సంఘము వారి ఆధ్వర్యంలో నిర్వహి ంచిన కార్తీక మాసం వన భోజనం కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుంధర్ రెడ్డి ,ముఖ్యఅతిథిగా హాజరయ్యారు,అంతముందు దేవాలయం లో అనంత పద్మనాభ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ కార్యక్రమ ంలో నియోజకవర్గ రెడ్డి సేవా అధ్యక్షుడు గ్రంథాలయం, కమిటీ చైర్మన్ మదన్ మోహన్ రెడ్డి కేశంపేట మాజీ జడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి,చెంది మహేందర్ రెడ్డి , మహిళా అధ్యక్షురాలు అరుంధతి ,మానస,సరితా ,మంజుల తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ బైఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నాం

- అతిపెద్ద స్థాయి ఖర్చులు-ప్రలోభాలు 300 కోట్లు ఖర్చు
- హాలది కానీ హామీలుముఖ్యమంత్రి ప్రపంచంలో లేని హామీలు
- ఒక్క బైఎన్నికతో ప్రజలు మరిచిపోయారని కాంగ్రెస్ భావిస్తే, అది ఆత్మవంచన
- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర నర్సయ్య గౌడ్



**హైదరాబాద్ నవంబర్ 17 (నగరనిజం న్యూస్ ):**జూబ్లీ హిల్స్ బైఎన్నికల ఫలితంపై బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ డా. బూర నర్సయ్య గౌడ్ బీజేపీ రాష్ట్ర కార్యా లయంలో ఆయా అంశాలపై స్పందిస్తూ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని తెలిపారు.“ఈ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని చెప్పుకోవచ్చు కానీ, వాపును చూసి బలుపు అనుకుంటున్నారు, అది వారి బలం వల్ల కాదుబీ ప్రత్యేక పరిస్థితుల వలన వచ్చిన ఫలితం మాత్రమే” అని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ విజయం వెనుక అసలు కారణాలు నర్సయ్య గౌడ్ విశ్లేషించారు.1. అభ్యర్థి నవీన్ యాదవ్‌కి ఉన్న వ్యక్తిగత సానుభూతి లాభంకుటుంబంపై ఉన్న భావోద్వేగం ఓట్లలో ప్రతిఫ లించిందన్నారు.అలాగే 2.ఎంఐఎం సపోర్ట్ మరియు ముస్లిం , క్రిస్టియన్స్ వర్గాలుమూకుమ్మడిగా కాంగ్రెస్ కు సపోర్ట్ చేయడం.3. అతిపెద్ద స్థాయి ఖర్చులు–ప్రలోభాలు 300 కోట్లు ఖర్చు, ఓటుకు రూ.5000, చీరలు, ఇతర ప్రలోభాలు అందరికీ తెలిసిన విషయమేనని తెలిపారు.4. అజారుద్దీన్‌కు హడావిడిగా మంత్రి పదవి కాంగ్రెస్ ఇదే ఎన్నిక దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకుందని విమర్శించారు.5.మంత్రులు–ఎంఎల్ఏలు అధికారుల ఫుల్ టీమ్ వర్క్మొత్తం ప్రభుత్వ శక్తిని కాంగ్రెస్ ఈ బైఎన్నికపై కేంద్రీకరించిందన్నారు.6. హాలది కానీ హామీలుముఖ్యమంత్రి ప్రపంచంలో లేని హామీలు ఇచ్చారని, అంటే కొంతమంది ప్రభుత్వం 3 ఏళ్లు అధికారంలో ఉన్నది అన్న భావనతో అవకాశం ఇచ్చారని పేర్కొన్నారు.”కాంగ్రెస్ వైఫల్యాలు ప్రజలు మరిచిపోయారు అనుకోవడం తప్పు”6 గ్యారెంటీల వైఫల్యం420 హామీల అమలు లేకపోవడంఅనేక అవినీతి కేసులుఇవన్నీ ఒక్క బైఎన్నికతో ప్రజలు మరిచిపోయారని కాంగ్రెస్ భావిస్తే, అది ఆత్మవంచన అని అన్నారు.జూబ్లీహిల్స్ ఎన్నికల చరిత్ర %–% నర్సయ్య గౌడ్ చూపించిన వివరాలు2009: కాంగ్రెస్ %–% విష్ణువర్ధన్ రెడ్డి %–% 40% ఓట్లు2014: నవీన్ యాదవ్ (ఎంఐఎం సపోర్ట్) %–% 25%2018: నవీన్ యాదవ్ (ఇండిపెండెంట్) %–% 12%2023: అజారుద్దీన్ (కాంగ్రెస్) %–% 35%“ఈసారి వచ్చిన ఫలితం కాంగ్రెస్ బలం కాదు, ప్రత్యేక రాజకీయ పరిస్థితుల ఫలితం మాత్రమే” అని అన్నారు.అలాగే బీఆర్ఎస్ కూడా భారీ స్థాయిలో ఖర్చు పెట్టి ఓటుకు రూ.2000 ఇచ్చిన సంగతిని పేర్కొన్నారు.బైఎన్నికలు ఎప్పుడూ అధికార పార్టీకి అధిక బలం%–%ఎంపీ నర్సయ్య గౌడ్ వ్యాఖ్య ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్షంలో కాంగ్రెస్ ఉన్నప్పుడు జరిగిన బైఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్క సీటు గెలవలేదని, అనేక చోట్ల డిపాజిట్ కోల్పోయిందని గుర్తుచేశారు.బీజేపీ శక్తి పెరుగుతోందన్నారు.గత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 76 లక్షల ఓట్లు %–% 35% సాధించిన విషయాన్ని గుర్తుచేశారు.రెండు ఎంఎల్సి స్థానాలు గెలిచామని చెప్పారు.జూబ్లీహిల్స్‌లో మైనారిటీ ఓటు బ్యాంక్, బలహీన పార్టీ నిర్మాణం, బైఎన్నికల్లో డబ్బు దళారి ప్రభావం వంటి అంశాలు బీజేపీకి ప్రతికూలంగా పనిచేశాయని తెలిపారు.“గెలుపో ఓటమో %–% బీజేపీలో అది సమిష్టి బాధ్యత. ఒక్కరిని టార్గెట్ చేయడం మంచిది కాదు” అని అన్నారు.”వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వమే”ప్రజలు బీజేపీకి అవకాశం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారనికనీసం 1 కోటి పైగా ఓట్లు బీజేపీకి వచ్చే పరిస్థితి ఉందని చెప్పారు.బీజేపీ అగ్రనాయకత్వం ఇప్పటికే అన్ని విధాలా పోరాటానికి ప్రణాళిక సిద్ధం చేస్తోందని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ డిమాండ్లు1. 42% %దీజ% రిజర్వేషన్ అమలు చేయకుండానే ఎన్నికలు పెట్టకూడదు.2. కేసు కోర్టులో ఉండగా ఎన్నికలు పెట్టడం అంటే %దీజ%లతో మోసం చేయడమే.3. అవసరమైతే సుప్రీం కోర్ట్ వరకు పోరాడతాం.4. ప్రభుత్వం వెంటనే కుల గణన గణాంకాలు పబ్లిక్ డొమైన్‌లో విడుదల చేయాలి.5. 50% రిజర్వేషన్ సీలింగ్ రాజ్యాంగబద్ధం కాదని, సామాజిక న్యాయానికి అడ్డంకులు తొలగించాలని కోరారు.6. “ఒకే దేశం%–%ఒకే చట్టం ఉండాలి. %దీజ%లకు వేరే న్యాయం, ఇతరులకు వేరేగా ఉండకూడదు” అన్నారు.7. కాంగ్రెస్ నిజంగా %దీజ%లకు న్యాయం చేయాలంటే, 42% రిజర్వేషన్ చట్టబద్ధం చేసిన తర్వాతే ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేశారు.8. %దీజ% డిక్లరేషన్‌లో 49 అంశాలు అమలు చేయడానికి ఎలాంటి లీగల్ అడ్డంకులు లేవని, ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే వెంటనే అమలు చేయాలని బురనర్సయ్య గౌడ్ డిమాండ్ చేసారు.

# పార్టీ పరంగా ఇస్తే ఒప్పుకునే ప్రసక్తేలేదు

- న్యాయమైన బీసీ రిజర్వేషన్లను సాధించే వరకు బీసీల ఉద్యామం ఆగదు
- బీసీ జేఏసీ తెలంగాణ రాష్ట్ర కో అర్డినేటర్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్



**హైదరాబాద్ నవంబర్ 17 (నగరనిజం న్యూస్ ) :** సీఎం రేవంత్‌రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పార్టీ పరంగా ఇస్తే ఒప్పుకునే ప్రసక్తేలేదని, చట్టబద్ధంగా ఇవ్వాలని బీసీ జేఏసీ తెలంగాణ రాష్ట్ర కో అర్డినేటర్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. సోమవారం కాచిగూడలో విలేకరులతో ఆయన మాట్లాడు తూ.. న్యాయమైన బీసీ రిజర్వేషన్లను సాధించే వరకు బీసీల ఉద్యామం ఆగదని, త్వరలో తెలంగాణ వ్యాప్తంగా బీసీల పోరాటాం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. శీతకాల పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీల రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం అమోదించాలని, లేనియెడల త్వరలో పార్లమెంట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. రాజ్యాంగ సవరణ చేసి, తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అఖిల పక్షాన్ని ప్రధానమంత్రి వద్దకు తీసుకువెళ్లాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. తెలంగాణ బీసీలను సీఎం నమ్మించి మోసం చేశాడని, త్వరలో బీసీ ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు.


# ఆలస్యంగా అభ్యర్థిని ప్రకటించడం వల్లే జూబ్లీహిల్స్ లో బిజెపి ఓటమి

- ఈటల



**హైదరాబాద్ నవంబర్ 17 (నగరనిజం న్యూస్):** కులం, మతం ప్రాతిపదికన రాజకీయాలు నిలబడవని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ తెలిపారు. తెలంగాణలో విభజన రాజకీయాలతో అధికారం లోకి రాలేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆలస్యంగా అభ్యర్థిని ప్రకటించడం వల్లే జూబ్లీహిల్స్ లో బిజెపి ఓటమి పాలైందని ఆవేదన వ్యక్తంచేశారు. జూబ్లీహిల్స్ లో ఓటమితోనే బిజెపి పనైపోయినట్లు కాదని ఈటల అన్నారు. హుజురాబాద్, దుబ్బాక ఎన్నికల్లో.. డిపాజిట్ కోల్పోయిన కాంగ్రెస్ అధికారంలోకి రాలేదా? అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో అధికార పార్టీ డబ్బు, చీరలు పంపిణీ చేసి.. అధికార దుర్వినియోగం చేసిందని ఈటల రాజేందర్ విమర్శించారు.

# తూప్రాన్ పోలీస్ స్టేషన్‌ను సమగ్రంగా పరిశీలించిన డీఎస్పీ నరేందర్ గౌడ్




**మెదక్ బ్యూరో : నగర నిజం: తూప్రాన్, నవంబర్ :**డీఎస్పీ నరేందర్ గౌడ్ రోజు తూప్రాన్ పోలీస్ స్టేషన్‌ను సమగ్రంగా పరిశీలించారు. స్టేషన్‌లో జరుగుతున్న క్రైమ్ ఇన్వెస్టిగేషన్ ప్రక్రియను పూర్తిగా సమీక్షించిన ఆయన, పెండింగ్ కేసులు మరియు అండర్ ఇన్వెస్టిగేషన్ రికార్డులను క్రమబద్ధంగా, సమయానుకూలంగా నవీకరించాలని అధికారులకు ప్రత్యేక సూచనలు ఇచ్చారు.అలాగే స్టేషన్ పరిధిలోని అన్ని ముఖ్య పా యింట్లలో సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి పనితీరును నిరంతరం పరిశీలిం చడం, సాంకేతిక సహకారంతో నేరాలను వేగంగా గుర్తించి చర్యలు తీసు కోవడంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.మొత్తం మీద స్టేషన్ పనితీరును మరింత మెరుగుపరిచే లక్ష్యంతో డీఎస్పీ అధికారులు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. రిజిస్ట్రేషన్ లో భాగంగా తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగాకృష్ణ, తూప్రాన్ ఎస్ హెచ్ ఓ శివానందం పాల్గొన్నారు.

# స్టేట్ అథ్లెటిక్స్ పోటీల్లో రజత పతకం

- జాతీయ స్థాయికి ఎంపికైన మల్లారం గ్రామం విద్యార్థిని గరిగే అభినయశ్రీ

**భీమదేవరపల్లి నవంబర్ 17 (నగరనిజం)** మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన గరిగే అభినయశ్రీ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మెరిసి గ్రామం, మండలం, జిల్లా పేరును గర్వంగా నిలిపింది. హైదరాబాద్‌లోని వర్ధన స్కూల్‌లో 8 వ తరగతి చదువుతున్న అభినయశ్రీ, అండర్–14 విభాగంలో అద్భుత ప్రతిభతో మెరిసింది. సికింద్రాబాద్‌లో నవంబర్ 14 నుండి 16 వరకు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 69 వ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అథ్లెటిక్స్ స్టేట్ చాంపియన్‌షిప్ 2025–26 లో భాగంగా జరిగిన 200 మీటర్ల పరుగుపోటీలో రజత పతకం (సిల్వర్ మెడల్) సాధించింది. ఈ రాష్ట్ర స్థాయి విజయంతో అభినయశ్రీ డిసెంబర్ 1 నుండి 4 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌లో జరగనున్న ఎస్‌జీఎఫ్ఐ నేషనల్స్‌కు అర్హత సాధించింది. అభినయశ్రీ విజయంపై ఆమె కోచ్, వర్ధన స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# విడతలవారీగా పేదలకు సొంతింటి కల నిజం చేస్తాం





- లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇంట్లో అడుగుపెట్టిన కేఎల్ఆర్

**మహేశ్వరం,నవంబర్ 17, (నగరనిజం) :** నాడు ఇందిరమ్మ నుంచి నేటి సీఎం రేవంత్ రెడ్డి వరకు అట్టడుగు వర్గాలకే తొలిప్రాధాన్యం ఇవ్వాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు తుక్కుగూడ మున్సిపాలిటీ బాసొగూడ, మహేశ్వరం మండలం నాగారం పడమటితండా, కందుకూరు పట్టణంలో నూతనంగా ఇందిరమ్మ ఇళ్లల్లో గృహప్రవేశం చేసిన లబ్దిదారులను కేఎల్ ఆర్ కలుసుకున్నారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. సొంత ఊర్లో.. సొంత కుటుంబ సభ్యులతో ఉండేలా ఇందిరమ్మ ఇళ్లకు రూ.5లక్షలు ఇస్తున్నామని చెప్పారు. ఊరు బయట ఎక్కడో కడితే డబుల్ బెడ్ రూమ్ ల్లోకి వెళ్లేందుకు ఎవరూ ఇష్టపడలేదన్నారు. నాడు ఇందిరమ్మ కాలనీలను కట్టించిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.ఏటా 3500 బడుగు, బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. మేస్త్రీలు, కూలీలు, మెటీరియల్ కొరత లేకుండా ఉండేందుకు విడతలవారీగా పేదలకు సొంతింటి కలను నిజం చేస్తామన్నారు. ఇల్లు లేని తల్లి ఉండకుండా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ నేతలపై ఉందన్నారు.ఇందిరమ్మ లబ్దిదారులతో కలిసి గృహప్రవేశం చేసి... పేదోడి ఇంట దీపం వెలిగించారు. మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్. దేశ భాస్కర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ప్రజల పట్ల శాపంగా మారిన కరాబ్ అయిన రోడ్లు

- యుద్ధ ప్రాతిపదిక మీద ఈ రోడ్లను బాగు చెయ్యాలి
- డబుల్ బెడ్ రూం ఇళ్లు వెంటనే పంచాలి
- మీరు ఇవ్వకపోతే పేదలే ఆక్యుపై చేసుకోవాల్సి వస్తుంది
- ట్రాఫిక్ కంట్రోల్ చేయడం లేదు కానీ చాలాన్ల మీద దృష్టి
- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్,హెచ్చరిక



**హైదరాబాద్ నవంబర్ 17 (నగరనిజం న్యూస్ ):**హైదరాబాద్ ప్రజల పట్ల శాపంగా మారిన కరాబ్ అయిన రోడ్లుఆక్సిడెంట్ అయ్యి చచ్చిపోతున్నారు యుద్ధ ప్రాతిపదిక మీద ఈ రోడ్లను బాగు చెయ్యాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ దిమనేడ్ చేసారు.అలాగే డబుల్ బెడ్ రూం ఇళ్లు వెంటనే పంచాలని,మీరు ఇవ్వకపోతే పేదలే ఆక్యుపై చేసుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.ఈ ప్రభుత్వం కొలువుదీరి రెండు సంవత్సరాలు పూర్తి అయ్యింది. హైటెక్ సిటీ ఫ్లైఓవర్ ల మీద తిరిగేటప్పుడు లండన్ న్యూయార్క్ లాగా కనిపిస్తుంది.కానీ బస్తీలు, కొత్తగా ఏర్పడ్డ కాలనీలలో పరిస్థితి దుర్భరంగా ఉంది.తాగునీరు కనెక్షన్లు, డ్రైనేజీ, రోడ్లు, సిసి కెమెరాలు లేవు. రెండేళ్లలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాకు సంబంధించి ఒక్క రివ్యూ కూడా మంత్రులు నిర్వహించలేదు. నేనే స్వయంగా శ్రీధర్ బాబు ఇంటికి వెళ్లి రైల్వే, స్థానిక సమస్యల మీద అర్జీలు పెట్టి వచ్చాను. డబుల్ బెడ్ రూం కోసం నేను సచివాలయానికి వెళ్ళి మంత్రిని కలిశా తప్ప రివ్యూలు లేవు. సీఎం రేవంత్ రెడ్డి ఈ నియోజకవర్గానికి ఎంపీగా పనిచేశారు.. పట్టించుకోండి. అని కోరారు. దేశం మొత్తంలోనే అత్యధిక జనాభా గలిగి 40 లక్షల ఓట్లు కలిగిన నియోజకవర్గం ఇది. డబుల్ బెడ్ రూం ఇళ్ల లో మంచినీటి కనెక్షన్లు ఇవ్వలేదు, లిఫ్టులు లేవు.. ముసలివాళ్ళు పైకి ఎలా వెళతారు.మురారిపల్లి డబుల్ బెడ్ రూం ఇళ్ల సమస్యలు పరిస్కరించండి అని 9 నెలల క్రితం అర్జీలు పెట్టాను కానీ ఇప్పటి వరకు దిక్కులేదు.ఈ సమస్యలను ముఖ్యమంత్రికి స్వయంగా వివరించే ప్రయత్నం చేస్తాను. వర్షాల వల్ల మోకాళ్ల లోతు గుంతలు పడ్డాయి. పదినిమిషాల ప్రయాణం గంట పడుతుంది. కరాబ్ అయిన రోడ్లు హైదరాబాద్ ప్రజల పట్ల శాపంగా మారాయి. ఆక్సిడెంట్ అయ్యి చచ్చిపోతున్నారన్నారు,.

### డ్రైనేజ్ వ్యవస్థ:

1985 లో ఒక ఇంట్లో నలుగురు ఉంటే.. ఇప్పుడు ఎంతమంది ఉంటున్నారు. అవే పైప్ లైన్లు ఎలా సరిపోతాయి. సెక్రటేరియట్ ముందు, గవర్నర్ ఇంటిముందు ఇవాల్టికి కూడా ఏ మార్పు రాలేదు.డ్రైనేజీలను చెరువులకు కలిపారు. చెరువులు మురికి కూపాలుగా మరి దాని చుట్టూ ఉన్న ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. డ్రైనేజీ పైప్లైన్లను మరో 20 ఏళ్లకు అంచనా వేసుకొని నిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తున్నాను. చర్లపల్లి రైల్వే స్టేషన్ ను 450 కోట్లతో ఏర్పాటు చేసాము. కానీ అక్కడికి పోవడానికి రోడ్డు వేయడం లేదు. దీంతో స్టేషన్ వాడుకోవడానికి లేకుండా అయ్యింది. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఉచిత బస్సుకు వ్యతిరేకం కాదు.. కానీ దీనివల్ల ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారు. పైగా వారిపై విపరీతమైన చలాన్లు రాస్తున్నారు. ఇది ఆపాలని డిమాండ్ చేస్తున్న. ట్రాఫిక్ కంట్రోల్ చేయడం లేదు కానీ చాలాన్ల మీద దృష్టి పెడుతున్నారు. ప్రజల శాపనార్థాలు తాకుతాయి. నిన్న ఒక పెళ్లికి పోయిన.. సీఎం వస్తున్నాడు అని 35 నిమిషాలు ఆపారు. నాకు హంగు ఆర్భాటం లేదు అని చెప్పుకుంటున్నావు కానీ ఈ ట్రాఫిక్ ఆపడంపై రివ్యూ చేసుకోమని చెప్తున్న. హైడ్రా గాజుల రామారంలో వడ్డెర వాళ్లు వేసుకున్న చిన్న చిన్న గుడిసెలు కూల్చారు. కోర్టులు మొట్టికాయ వేసినా పట్టించుకోవడం లేదు. బడా బాబుల కబ్జాలు కూల్చండి తప్ప పేదల గుడిసెలు కావు. వీటన్నింటిపై సీఎం స్పందించాలని డిమాండ్ చేస్తున్నా.లేదంటే నేను స్వయంగా ముఖ్యమంత్రిను కలిసి వీటిమీద దరఖాస్తు ఇస్తాను.

# కవల పిల్లలు సహా గర్భవతి మృతి.... తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న భర్త









- భార్య మరణాన్ని తట్టుకోలేక ఉరి వేసుకొని భర్త ఆత్మహత్య
- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గర్భవతి తో పాటు కడుపులో ఉన్న కవలలు మృతి
- తట్టుకోలేక ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన భర్త
- మృతుడు కర్ణాటకలోని బెంగళూరుకు చెందిన ముత్యాల విజయ్ గా గుర్తించిన పోలీసులు
- శంషాబాద్ సామ ఎంక్లేవ్ లో విషాదం

**రాజేంద్రనగర్,నవంబర్ 17 (నగరనిజం ప్రతినిధి):** పెళ్లయిన చాలా కాలం తర్వాత ఐవీఎఫ్ ద్వారా భార్య గర్భం దాల్చడంతో భర్త ఆనందానికి అవధులు లేకుండా పోయాయి... అందులోనూ కవల పిల్లలు జన్మించబోతున్నారని తెలుసుకొని ఆనంద సాగరంలో మునిగిపోయారు ఆ దంపతులు....కానీ ఆ సంతోషం ఎక్కువ కాలం నిలవలేదు. వీరి సంతోషాన్ని చూసి దేవుడికి కన్ను కుట్టినట్లుంది. ఫలితం.... ఉన్నట్లుండి 8 నెలల గర్భవతి అయిన శ్రావ్య కు కడుపునొప్పి రావడం.... ఆసుపత్రికి తీసుకెళ్లాక కడుపులో ఉన్న కవల పిల్లలతో పాటు భార్య కూడా మృతి చెందడంతో తల్లడిల్లిపోయాడు ఆ భర్త. భార్య,ఇద్దరు పిల్లల మరణాన్ని జీర్ణించుకోలేక తల్లడిల్లిపోయిన భర్త ఎవరికీ చెప్పకుండా ఇంటికి వెళ్లి ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. తీవ్ర విషాదాన్ని నింపిన ఈ ఘటన శంషాబాద్ లోని సామ ఎంక్లేవ్ లో సోమవారం నాడు చోటుచేసుకుంది. శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ ఇన్స్పెక్టర్ బాలరాజు కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటకలోని బెంగళూరు కే.ఆర్ పురం ప్రాంతానికి చెందిన ముత్యాల విజయ్, శ్రావ్య దంపతులు గత ఏడాదిన్నర క్రితం రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ ప్రాంతానికి వలస వచ్చారు. ఈ మేరకు శంషాబాద్ పరిధిలోని సామా ఎంక్లేవ్ లో వీరు నివాసం ఉంటున్నారు. అయితే పెళ్లయి చాలాకాలం అయినప్పటికీ శ్రావ్య గర్భవతి కాలేదు. దీంతో దంపతులు ఐవీఎఫ్ ద్వారా పిల్లల కోసం ప్రయత్నించారు. అదృష్టం ఫలించడంతో శ్రావ్య గర్భం దాల్చింది. ప్రస్తుతం ఆమె 8 నెలల గర్భవతి. అయితే త్వరలోనే శ్రావ్య కవల పిల్లలకు జన్మను ఇవ్వబోతుందని తెలుసుకున్న భర్త ఆనందంతో ఎగిరి గంతేశాడు. అయితే వీరి సంతోషం ఎక్కువ కాలం నిలువలేదు. ఆదివారం రాత్రి 7 గంటల ప్రాంతంలో శ్రావ్యకు ఉన్నట్లుండి కడుపునొప్పి మొదలైంది. దీంతో ఆమెను రాజేంద్రనగర్ పరిధి అత్తాపూర్ లోని బట్టర్ ఫ్లై ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా శ్రావ్య కడుపులో ఉన్న కవల పిల్లలు మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. ఆ తరువాత కాసేపటికి శ్రావ్య పరిస్థితి కూడా విషమించడంతో ఆమెను గుడిమల్కాపూర్ లోని మైత్రి హాస్పిటల్ కు తరలించారు.కానీ దురదృష్టం వెంటాడడంతో శ్రావ్య కూడా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్ను మూసింది. దీంతో ఒకవైపు కట్టుకున్న భార్య.... మరోవైపు కడుపులో ఉన్న కవల పిల్లలు మృతి చెందడంతో తట్టుకోలేకపోయాడు భర్త విజయ్. దీంతో గుండెలవిసేలా రోధించిన విజయ్ (40).... ఎవరికీ చెప్పకుండా ఇంటికి వెళ్లి ఫ్యాన్ కు ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఒకే రోజు భార్యా భర్తలతో పాటు కడుపులో ఉన్న కవల పిల్లలు మృతి చెందడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ నేపథ్యంలో మృతుడి సోదరుడు ముత్యాల ప్రవీణ్ స్థానిక పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు....మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాలరాజు తెలిపారు.

# ఘోర రోడ్డు ప్రమాదం ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి

- మృతుడు కేశంపేట మండలం బైర్కాన్ పల్లికి చెందిన వారిగా గుర్తించిన పోలీసులు
- ప్రమాదం జరిగిన చోట డేంజర్ జోన్ గా హెచ్చరిక బోర్డులు







**మహేశ్వరం,నవంబర్ 17, (నగరనిజం) :**కందుకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. కందుకూర్ సీఐ సీతారామ్ తెలిపిన వివరాల ప్రకారం కేశంపేట మండలం బైరఖాన్‌పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి నారాయణ (50) అదే గ్రామానికి చెందిన దన్నడి శేకర్ యాదవ్ (48) ఇద్దరూ కందుకూర్ నుండి బైరఖాన్‌పల్లికి తమ మోటార్‌సైకిల్‌పై తిరుగు ప్రయాణం అవుతుండగా, పులిమామిడి సమీపంలోని ఓ ప్రమాదకర మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న క్రీక్ స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సును నడపడంతో బైక్‌కు ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న కుమ్మరి నారాయణ తలకు, తీవ్ర గాయాలవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి గాయాలవడంతో అంబులెన్స్‌లో శంషాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. నారాయణ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పరమేష్ తెలిపారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలి






- ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17 నగరనిజం :** వికారాబాద్ జిల్లాలో మెనూ ప్రకారం, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.సోమవారం వికారాబాద్ గంగారం సాయి బాబా కాలనీ నందు మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ మరియు కొత్త గడి జిల్లా పరిషత్ హై స్కూల్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నన భోజనాన్ని పరిశీలించారు. ఈరోజు మెనూ ప్రకారం విద్యార్థులకి పెట్టే భోజనం వంట చేయడం జరిగిందా లేదా అని పరిశీలించారు. వంట కి ఉపయోగించే వంట సామగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ప్రతి రోజు మెను ప్రకారం రుచికరమైన భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి ప్యానల్ పని విధానాన్నిపరిశీలించారు. స్టోర్ రూమ్ ని పరిశీలించి బియ్యం నాణ్య త ను చెక్ చేశారు. తాజా కూరగాయల తో విద్యార్థులకు భోజనం పెట్టాలని అధికారులకు ఆదేశించారు. పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత అని, అందులో పదవ తరగతి చదివే విద్యార్థులు ఎంత మంది ఉన్నారని స్కూల్ ప్రిన్సిపాల్ ను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పదవ తరగతి లో అన్ని సబ్జెక్ట్ లలో ఎంత మేరకు పోర్షన్ జరిగిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజు సాయంత్రం విద్యార్థులకి స్పెషల్ క్లాసులు చెప్తున్నారా, సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు. పదవ తరగతి చదివే విద్యార్థులు అందరూ కూడా ఇప్పటి నుండే పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, ఎం ఇ ఓ బాబు సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.




# రిపోర్టర్ మధుసూదన్ గౌడ్ నూతన గృహప్రవేశం వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి





**షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 17 నగర నిజం** కొత్తూరు మున్సిపాలిటీలోని జర్నలిస్టు మధుసూదన్ గౌడ్ నూతన గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, కేశంపేట్ మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతనంగా నిర్మించిన ఇంటిలో జవాజీ ఇంద్రమ్మ అర్జునయ కుమారుడు జర్నలిస్టు మధుసూదన్ గౌడ్ సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.అందుకు భగవంతుడు అన్ని విధాలుగా దీవించి ఆశీర్వదించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తూరు మున్సిపల్ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, కౌన్సిలర్ సోమ్లా నాయక్, మాజీ ఎంపిటిసి మాదారం అనురాధ కృష్ణ గౌడ్, మాజీ ఎంపిటిసి ఎర్రవెల్లి ప్రసన్న నాగరాచారి, మాజీ ఎంపిటిసి జంగగల కృష్ణయ్య, బిఆర్ఎస్ యువ నాయకుడు శివ చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇందూరు శ్రీనివాస్,యువ నాయకుడు నవీన్ చారి, కృష్ణయ్య గౌడ్, నరేష్ గౌడ్, కుమార్ గౌడ్, రేషన్ డీలర్ రమేష్, నాట్కో విష్ణు, తదితరులు పాల్గొన్నారు.





Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE